క్లుప్తంగా

మొరం తరలింపునకు అనుమతులివ్వాలి



ధర్పల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు ప్రభుత్వం డీడీలు లేకుండా మొరం తరలించేందుకు అనుమతులివ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులను గుర్తించి ఇళ్లను మంజూరు చేయాలన్నారు. నాయకులు కర్క గంగారెడ్డి, దాసు, మురళి గౌడ్, శ్రీకాంత్, మురళి గౌడ్, నరేశ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



సిరికొండ: మండలంలోని తూంపల్లి, గోప్యానాయక్ తండా, వర్జన్ తండాల్లో ప్రధాన మంత్రి జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష యోజన పథకంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అందిస్తున్న వివిధ పథకాలపై అధికారులు శనివారం అవగాహన కల్పించారు. పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు లక్ష్మీపతి, శివ, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, సుమన్, ప్రీత్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



సుభాష్‌నగర్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దందాను అరికట్టాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీశ్ రెడ్డి డిమాండ్‌చేశారు. ఈమేరకు శనివారం నగరంలోని కలెక్టరేట్ ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి విద్యాశాఖ ఏడీ నాగజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు విద్యార్థుల భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. అనుమతులు లేకుండా కొన్ని విద్యాసంస్థల్లో తోక పేర్లు తగిలించుకుని అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. అలాంటి పాఠశాలలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. బీజేవైఎం నిరసన సందర్భంగా కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. కార్యక్రమంలో నాయకులు ఆమంద్ విజయ్‌కృష్ణ, యాదల నరేశ్, పల్నాటి కార్తీక్, సాయికుమార్, సురేశ్, ప్రశాంత్, విపుల్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని చక్రధర్‌నగర్ తండాలో మండల బంజారా సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నునావత్ సురేశ్ నాయక్, ఉపాధ్యక్షుడిగా గుగులోత్ రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కెతావత్ రతన్ సింగ్ నాయక్, కోశాధికారిగా బి మనోహర్, జాయింట్ సెక్రెటరీగా రాథోడ్ తారాచంద్ ఎన్నికయ్యారు.అనంతరంనూతనకార్యవర్గాన్ని తండవాసులు అభినందలు తెలిపి సన్మానించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నిజామాబాద్ సిటీ: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ అధికారులకు సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం నాయకులు నూర్జహాన్, రమేశ్‌బాబు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని అన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యను కేంద్రం పరిష్కరించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. సమ్మెలో సీఐటీయూ అనుబంధ సంఘం అయిన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ భాగస్వామ్యం అవుతున్నదన్నారు. ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు దేవగంగు, స్వర్ణ, చంద్రకళ, మంగమ్మ, శివ, రాజమ్మ, సూర్యకళ పాల్గొన్నారు.



బీజేపీ కార్యాలయంలో యోగాసనాలు వేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



ప్రెసిడెన్సీ స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



ధర్పల్లి కేజీబీవీలో..



కాకతీయ ఒలంపియాడ్‌లో..

యోగాతో మానసిక ప్రశాంతత

- యోగా దినోత్సవంలో వక్తలు
- యోగా సాధనతో అబ్బురపర్చిన చిన్నారులు

సాక్షి నెట్‌వర్క్: యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, రోజువారీ దినచర్యలో యోగాను జోడించుకోవాలని వక్తలు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో యోగా వేడుకలను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద కార్యాలయాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని బీజేపీ కార్యాలయం, మున్నూరుకాపు కల్యాణ మండపంలో నిర్వహించిన యోగా దినోత్సవానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. యోగా ఫర్ వన్ ఎర్త్.. వన్ హెల్త్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా లక్షల ప్రాంతాల్లో యోగా ప్రదర్శనలు చేస్తున్నారని తెలిపారు. మోపాల్ శివారులోని ప్రెసిడెన్సీ స్కూల్, బోర్గాం(పి) జెడ్పీ ఉన్నత పాఠశాలలో, ధర్పల్లి, సిరికొండ మండలాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిచ్‌పల్లి ఖిల్లాలో నిర్వహించిన యోగా దినోత్సవంలో జెడ్పీ సీఈవో, డీఆర్‌డీవో సాయాగౌడ్ పాల్గొన్నారు. నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో, ఎస్ఎస్ఆర్ డిస్కవరిలో యోగా డే నిర్వహించారు.



ధర్పల్లి మోడల్ స్కూల్లో..



సిరికొండలో..



ఖిల్లా డిచ్‌పల్లిలో యోగాసనాలు వేస్తున్న అధికారులు



జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆస్పత్రిలో ..



ఎన్‌సీసీ 12వ బెటాలియన్‌లో..



ఎస్ఎస్ఆర్ డిస్కవరిలో..

కంకర రోడ్డుతో అవస్థలు

- ఐదేళ్లవుతున్నా పూర్తికాని పనులు
- ఇబ్బంది పడుతున్న గిరిజనులు



కంకర వేసి వదిలేసిన రోడ్డు

సిరికొండ: గిరిజనుల సౌకర్యార్థం నిర్మించతలపెట్టిన రింగు రోడ్డు పనులు అసంపూర్తిగా మిగలడంతో వారికి కష్టాలు తప్పడం లేదు. మండలంలోని కొండాపూర్ నుంచి సర్పంచ్ తండా, వెనుక తండా, బుగ్గ తండా, గంట తండా మీదుగా గోప్య తండా వద్ద ఉన్న కామారెడ్డి–భీంగల్ ప్రధాన రహదారి వరకు రింగు రోడ్డు నిర్మాణానికి గిరిజన శాఖ ప్రత్యేక నిధి నుంచి రూ. 5.50 కోట్ల నిధులు 2019లో మంజూరయ్యాయి. మంజూరైన నిధులతో తారు రోడ్డు నిర్మాణంతో పాటు రెండు వాగులపై వంతెనలు నిర్మించాల్సి ఉంది. నిధులను మంజూరు చేయించిన నాటి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అదే ఏడాది డిసెంబర్‌లో పనులకు శంకుస్థాపన చేశారు. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు వంతెనలను నిర్మించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రెండేళ్ల క్రితం రోడ్డును విస్తరించి మొరం, కంకర వేసి వదిలేశారు. దీంతో నాటి నుంచి ఆయా తండాలకు చెందిన గిరిజనులకు కంకర రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నారు. కంకర రోడ్డుపై ప్రయాణం చేస్తుండగా వెలువడుతున్న దుమ్ము కళ్లలో నిండిపోతోందని, వాహనాలు వెళ్తుండగా కంకర రాళ్లు తగిలి గాయాల పాలవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్న సంతోషమే తప్ప రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో మళ్లీ అవే కష్టాలు పడాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. తారు రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలని స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డిని, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని ఆయా తండాల గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

త్వరగా పూర్తి చేయాలి



తండాలకు రింగు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై ఆరేళ్లు, పనులు మొదలై రెండేళ్లు గడిచింది. ఇంత వరకు పనులు పూర్తి కావడం లేదు. కంకర రోడ్డుతో చాలా అవస్థలు పడుతున్నాం. తారు రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి.

– సంతోష్‌నాయక్, గోప్య తండా

వైభవంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం



గంజ్ కమాన్ క్లాక్ టవర్ వద్ద గోపురం సెట్టింగ్



జగన్నాథ ఉత్సవ విగ్రహాలు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముప్ప గంగారెడ్డి

నిజామాబాద్ రూరల్: నగరంలోని పాతగంజ్ కమాన్, క్లాక్ టవర్ వద్ద జగన్నాథ రథయాత్ర మహోత్సవ కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, నూడా చైర్మన్ కేశవేణు రిబ్బన్ కట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూన్ 27 వరకు జగన్నాథ రథయాత్ర మహోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని ఇస్కాన్ నవీముంబై ఉపాధ్యక్షుడు, వ్యాస భాగవత తెలుగు అనువాదకుడు శ్రీమాన్ వైష్ణవాంఘ్రీ సేవక దాస్ పేర్కొన్నారు. ఒడిశా రాష్ట్రంలోని జగన్నాథ ఆలయం మాదిరిగా పాతగంజ్ కమాన్ క్లాక్ టవర్ వద్ద గుడి గోపురం తయారు చేశారు. అందులో జగన్నాథుడి ఉత్సవ విగ్రహాలను నెలకొల్పారు. ఈ సందర్భంగా శ్రీమాన్ వైష్ణవాంఘ్రీ సేవక దాస్ ప్రవచనాలు చేశారు. ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఇస్కాన్ అధ్యక్షుడు సిద్ధం బలరాం, భక్తులు, ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రవచనం చేస్తున్న శ్రీమాన్ వైష్ణవాంఘ్రీ సేవక దాస్

ముమ్మరంగా ఆస్పత్రి పనులు

- ధర్పల్లిలో వంద పడకల ఆస్పత్రి పనులు వేగవంతం
- పల్లెవాసులకు అందుబాటులోకి రానున్న కార్పొరేట్ వైద్యం
- ఆస్పత్రిలో 30 రకాల సేవలు



ధర్పల్లిలో నిర్మాణ దశలో ఉన్న ఆస్పత్రి భవనం

ధర్పల్లి: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణాలకు నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లిలో ముప్పై పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత పదహారు నెలల క్రితం ఆస్పత్రి భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాటి నుంచి నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఆస్పత్రిలో సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

రూ.33.15 కోట్లతో నిర్మాణం

30 పడకల సీహెచ్‌సీ ఆస్పత్రిని వంద పడకలకు మార్చడానికి గత ప్రభుత్వం రూ.33.15 కోట్లు మంజూరు చేసింది. తహసీల్ కార్యాలయం వెనుక ఉన్న స్థలంలో నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించగా నాటి వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు, నాటి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ భూమి పూజ చేశారు. కానీ పాత ఆస్పత్రి భవన స్థలం ఐదు ఎకరాల వరకు ఉండడంతో అక్కడే నిర్మించాలని ప్రస్తుత ఎమ్మెల్యే భూపతిరెడ్డి అధికారులను ఆదేశించారు. గత పదహారు నెలల క్రితం ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాత ఆస్పత్రి వద్దే వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ప్రస్తుతం భవన నిర్మాణం పనులు జరుగుతున్నందున తహసీల్ కార్యాలయ సమీపంలోని బీసీ బాలుర వసతి గృహంలో సేవలు కొనసాగిస్తున్నారు.

పేదలకు మెరుగైన సేవలు

ధర్పల్లి సీహెచ్‌సీ వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చెందడంతో ధర్పల్లి, సిరికొండ, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి గ్రామాల ప్రజలకు సుమారు 30 రకాల మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో అన్ని రకాల వైద్యులు ఆస్పత్రిలో వైద్య సేవలు అందించనున్నారు.

ఇందూరు అభివృద్ధికి కృషి చేయాలి

నిజామాబాద్ లీగల్: ఇందూరు అభివృద్ధికి కృషి చేయాలని జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్ రావు నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్‌రెడ్డిని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌ను వారు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,500	వెండి(కిలో)	1,11,000
22 క్యారెట్స్	90,927	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
జిర్నిసుకాయ	100	150	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	60	గోబిపువ్వు	40	60
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	70

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 కుబేర(తెలుగు)-1.30, 7.30
- స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.45, 8 వసంతాలు(తెలుగు)-4.30, 10.40
- స్క్రీన్-3 కుబేర(తెలుగు)-4.20, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 ఎలియో(3డీ తెలుగు)-10.15, ఎలియో(3డీ ఇంగ్లీష్)-4.20, కుబేర(తెలుగు)-12.40, 6.45, 10.25
- స్క్రీన్-2 హౌ టు ట్రెన్ యువర్ డ్రాగన్ (3డీ తెలుగు)-10.05 గు)-10.05, 8 వసంతాలు(తెలుగు)-12.50, కుబేర(తెలుగు)-3.45, సితారే జమీన్ పర్(హిందీ)-7.25, 10.50
- స్క్రీన్-3 కుబేర(తెలుగు)-10.00, సితారే జమీన్ పర్(హిందీ)-1.40, బాలేరినా(తెలుగు)-5.05, 28 ఇయర్స్ లెటర్(ఇంగ్లీష్)-7.50, సితారే జమీన్ పర్(తెలుగు)-10.30
- స్క్రీన్ -4 సితారే జమీన్ పర్ -10.05, 4.10, 28 ఇయర్స్ లెటర్(ఇంగ్లీష్)-1.30, 8 వసంతాలు(తెలుగు)-7.35, 10.30

విజయ్ కుబేర | దేవి సితారే జమీన్ పర్
నటరాజ్ సితారే జమీన్ పర్ (హిందీ)
లలితామహల్ 8 వసంతాలు

ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులు



జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



నివాళులు అర్పిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు

నిజామాబాద్ రూరల్: తెలంగాణ ఆకాంక్షను నలుమూలలకు చేర్చిన సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ అని సారంగపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం డాక్టర్ సల్ల సత్యనారాయణ అన్నారు. శనివారం పాఠశాలలో జయశంకర్ సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమీకరించు, బోధించు, పోరాడు అనే అంబేడ్కర్ మార్గంలో జయశంకర్ తెలంగాణ భావజాల వ్యాప్తి చేయగలిగారని అన్నారు. ఆయన వేసిన బలమైన పునాదులే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికాయన్నారు. జూన్21న జయశంకర్ వర్ధంతితో పాటు, అంతర్జాతీయ యోగా దినోత్సవం, అంతర్జాతీయ సంగీత దినోత్సవం నిర్వహించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి గోపాల్, రాధాకృష్ణ, జావిద్, డాక్టర్ గంగాధర్, ఘనపురం దేవేందర్, కృష్ణంరాజు, స్వరూప, శ్రీలత, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్ లీగల్: నగరంలోని కంఠేశ్వర్ చౌరస్తాలో ఉన్న జయశంకర్ విగ్రహానికి పలువులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, డీసీఐసీ మాయవార్ రాజేశ్వర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, తెలంగాణ శంకర్, నీలంరెడ్డి, నాగేశ్వర్ రావు, శేఖర్, రాజు, డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

25న స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికలు

నిజామాబాద్‌నాగారం: స్పోర్ట్స్ స్కూల్‌కు జిల్లా స్థాయి ఎంపికలను ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి ముత్తెన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న ప్రారంభమైన మండల స్థాయి ఎంపికలు ఆదివారం కొనసాగుతాయని, జిల్లాస్థాయి ఎంపికలను 25వ తేదీన ఉదయం 9గంటలకు రాజారాం స్టేడియంలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

పసుపు బోర్డు ప్రారంభ కార్యక్రమానికి తరలిరావాలి

ఆర్మూర్: జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లెగంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు అధ్యక్షతన పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశంలో ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్‌తో కలిసి పల్లె గంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతీ గ్రామంలో రైతులకు ఉపయోగపడే పసుపు బోర్డు ఏర్పాటు లాంటి కార్యక్రమాలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. సమావేశానికి కేంద్ర మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అనిల్, నాయకులు పాల్కం వేణు, ఆకుల రా జు, పాన్ శీను, జాకీర్దర్ శీను, సుంకరి రంగన్న, గుగులోత్ తిరుపతి నాయక్, ఖాందేశ్ ప్రశాంత్, బాండ్లపల్లి నర్సారెడ్డి, చిన్నా రెడ్డి పాల్గొన్నారు.